క్లుప్తంగా

ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న ఈటల

హుజూరాబాద్‌రూరల్ : మండలంలోని కనుకులగిద్దె గ్రామంలో శుక్రవారం పెద్దమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఫైర్ సిబ్బందికి శిక్షణ



శిక్షణ ఇస్తున్న అధికారులు

మానకొండూర్: మండలకేంద్రంలోని చెరువులో కరీంనగర్, మానకొండూర్ ఫైర్ సిబ్బందికి బోటు నడపడంపై అధికారులు శుక్రవారం శిక్షణనిచ్చారు. నీటిలో ఎవరైనా పడిపోయినప్పుడు బోటులో వెళ్లి ఎలా రక్షించాలో సూచించారు. బోటు నడపడంపై మెలకువలు నేర్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్, ఫైర్ ఆఫీసర్లు పరమేశ్వర్, బూదయ్య, సిబ్బంది నాగరాజు, వెంకటేశ్, నరేందర్, శివకుమార్, శ్రీనివాస్, సతీశ్, నరేందర్ పాల్గొన్నారు.

పనుల పరిశీలన



స్లాబ్ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ

చొప్పదండి: మండలంలోని సాంబయ్యపల్లి గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను ఎంపీపీ చిలుక రవీందర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. నూతనంగా ఏర్పడిన సాంబయ్యపల్లి గ్రామ పంచాయతీకి భవనం మంజూరు కావడంతో పాటు, గ్రామస్తుల కల సాకారమవుతోందన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, కట్టికోల లక్ష్మణ్, మల్లేశ్వర్ రావు, దేవేందర్, వేణు, సతీశ్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



డిప్యూటీ తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

గన్నేరువరం : మండల తహసీల్దార్ భిక్షపతితో పాటు ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ తహసీల్దార్ సందీప్‌ను ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి ఆంజనేయులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గునుకుల కొండాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు న్యాలపట్ల శంకర్ గౌడ్, న్యాలపట్ల లక్ష్మణ్ గౌడ్, హన్మాండ్ల యాదగిరి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

హుజూరాబాద్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు శుక్రవారం శ్రీ సత్యసాయిసేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'మొక్కలు నాటండి భూమిని రక్షించండి' అనే అంశంపై తెలుగులో , 'ప్లాంట్ ఏ ట్రీ టు మేక్ అవర్ ప్లానెట్ సేఫర్ ' అనే అంశంపై ఇంగ్లిష్‌లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరాదేవి మాట్లాడుతూ.. పోటీల్లో ప్రతిభచూపిన విద్యార్థులను జిల్లా, రాష్ట్రస్థాయికి ఎంపికచేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్లు, విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నరసింహమూర్తి , కళాశాల సాంస్కృతిక విభాగం సమన్వయకర్త మధు, శ్రీసత్య సాయి సేవా ఆర్గనైజేషన్ కన్వీనర్ మాదంశెట్టి అంబరీష్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ దినకర్, అకాడమిక్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, అధ్యాపకులు ఉదయశ్రీ, పరమేశ్, చారి, సమ్మయ్య, శ్యామల దేవి, రాజ్‌కుమార్, హరిప్రసాద్, స్వరూప, స్వప్న, సీనియర్ అసిస్టెంట్ పాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

మరో మూడు కొత్త జీపీలు.!

- మండలంలో గర్రెపల్లి, గొల్లగూడెం, కురుమపల్లి జీపీలుగా ప్రతిపాదనలు
- గవర్నర్ ఆమోదం కోసం ఎదురుచూపు
- కొత్త పంచాయతీలు ఏర్పాటయితే 29కి చేరనున్న సంఖ్య



మండల ముఖచిత్రం



గర్రెపల్లి గ్రామం

సైదాపూర్: జిల్లా పునర్విభజనలో భాగంగా సైదాపూర్ మండలం కరీంనగర్ జిల్లాలో ఉండగా నియోజకవర్గం మాత్రం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఉంది. రెవెన్యూ డివిజన్ హుజూరాబాద్‌లో ఉంది. దీంతో జిల్లాల ఏర్పాటు నుంచి మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మండల జనాభా సుమారు 40 వేలు కాగా 30,354 మంది ఓటర్లు ఉన్నారు. నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలతో 26 గ్రామ పంచాయతీలున్నాయి. అప్పటికే నూతన జీపీల కోసం డిమాండ్‌లో ఉన్న గర్రెపల్లి, గొల్లగూడెం జీపీలు కాలేదు. ఈసారి నూతన జీపీలు కావాలని గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ గర్రెపల్లి, గొల్లగూడెంతో పాటు రాంచంద్రాపూర్ జీపీ పరిధిలోని కురుమపల్లి మూడు గ్రామాలు కొత్తగా గ్రామ పంచాయతీలు కావాలని ప్రతిపాదించారు. కాగా నూతన జీపీల ఏర్పాటుకు నిబంధనల ప్రకారం గర్రెపల్లిలో 521 జనాభా, 372 మంది ఓటర్లు, 487 ఎకరాల భూభాగం, సోమారం గ్రామ పంచాయతీకి రెండు కిలోమీటర్ల దూరం ఉంది. గొల్లగూడెంలో 953 జనాభా, 680 మంది ఓటర్లు, 700 ఎకరాల భూభాగం, పెరుకపల్లి గ్రామ పంచాయతీకి రెండు కిలోమీటర్ల దూరం ఉంది. కురుమపల్లిలో 650 జనాభా, 400 మంది ఓటర్లు, 3వేల ఎకరాల భూభాగం రెండు కిలోమీటర్ల దూరం ఉంది. కొత్త జీపీల ఏర్పాటుకు అన్ని అర్హతలున్న గర్రెపల్లి, గొల్లగూడెం, కురుమపల్లిని నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రతిపాదించగా కలెక్టర్ ద్వారా అసెంబ్లీలో బిల్లు తీర్మానం అయినట్లు తెలిసింది. గవర్నర్ ఆమోదం కోసం పంపినట్లు విశ్వసనీయ సమాచారం. గ్రామాల అభివృద్ధికి, పరిపాలన సౌలభ్యం కోసం దూరం, జనాభా, ఓటర్ల ప్రతిపాదికన కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుతో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు కృషిచేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను అభినందిస్తూ ఇప్పటికే ఆయన చిత్రపటానికి ఆయాగ్రామాల్లో క్షీరాభిషేకం చేసి హర్షం వ్యక్తంచేశారు.

అభివృద్ధికి నోచుకోలేదు



సోమారం గ్రామ పంచాయతీ పరిధిలో సోమారం, బూడిదపల్లి, గర్రెపల్లి, పసికపల్లి గ్రామాలున్నాయి. సోమా రం పంచాయతీ నుంచి గర్రెపల్లికి ఎలాంటి అభివృద్ధి జరగడం లేదు. గర్రెపల్లికి మట్టి రోడ్లున్నాయి. సో మారం, బూడిదపల్లి నుంచి ఎన్నికయ్యే పంచా యతీ పాలకులు గర్రెపల్లిని పట్టించుకోవడం లే దు. వర్షాకాలంలో రోడ్లన్నీ బురదమయంగా ఉ న్నా పట్టించుకునే వారులేరు. వర్షానికి రోడ్డు తె గింది. సైదాపూర్ వెళ్లేందుకు రెండు కిలో మీటర్ల దూరానికి 14 కిలోమీటర్లు తిరిగి వెళ్తున్నాం. మరమ్మతులు చేపట్టడం లేదు. గ్రామపంచాయతీగా ఏర్పాటయితే అభివృద్ధి చేసుకుంటాం.

– వేముల కొమురయ్య, గర్రెపల్లి

జీపీ ఏర్పాటుతో అభివృద్ధి



రాంచంద్రాపూర్ నుంచి కురుమపల్లి సొంత జీపీ అయితే, స్వపరిపాలనలో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటాం. చిన్న గ్రామం కావడంతో గ్రామంలో ఒకటే రోడ్డు ఉంది. సీసీరోడ్లుతో పాటు వీధిలైట్లతో పాటు, అభివృద్ధి జరిగే అవకాశం ఉంది. ఒక పంచాయతీలో రెండు లేదా అంతకంటే ఎక్కువ గ్రామాలుంటే, పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. గ్రామ పంచాయతీ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు విన్నవించిన వెంటనే స్పందించి, నూతన గ్రామ పంచాయతీకి ప్రతిపాదనలు పంపించిన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు కురుమపల్లి ప్రజలంతా రుణపడి ఉంటాం.

– రేగుల అశోక్, కురుమపల్లి

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇల్లందకుంట: ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాచపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పి.ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యా వైజ్ఞానిక మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండితుల పీఈటీల అప్‌గ్రేడేషన్ అటకెక్కిందని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేయడం లేదన్నారు. మోడల్ స్కూల్, కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు ఎదుర్కొంటున్నారని, పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సంపత్, మండల అధ్యక్షుడు సీహెచ్.వేణు, రమణారెడ్డి, ఉపాధ్యాయులు సంపత్, సునీత, శారద, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో తిరంగా ర్యాలీ

హుజూరాబాద్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా శుక్రవారం 3వేల మంది విద్యార్థులతో వెయ్యి మీటర్ల జాతీయ జెండాను చేతబూని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ నుంచి ప్రభుత్వ పాఠశాల మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా మల్యాల రాకేశ్ మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాతో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు

విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

జమ్మికుంట: పట్టణంలోని న్యూ మిలీనియం ప్లే స్కూల్‌లో చైర్మన్ మునిపట్ల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై వైద్యుడు కట్కూరి దేవేందర్ రెడ్డి విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. భోజన సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. అనారోగ్య సమస్యలు తలెత్తితే వైద్యులను సంప్రదించి సూచనలు పాటించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి, టీచర్స్ లావణ్య, శారద, పావని, కిరణ్, శివకుమార్, రేణుక, మినాహాజ్, మమత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

రామడుగు: మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ వారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ ఏపీవో సౌందర్య మాట్లాడుతూ.. పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కిశోర బాలికలు పోషకాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయప్రద, ప్రధానోపాధ్యాయుడు హేనా, అంగన్‌వాడీ టీచర్లు అంజలి, వసుమతి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

రెండు కిలోల కణితి తొలగింపు

జమ్మికుంట: తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్న ఓ మహిళ కడుపులోని నుంచి రెండు కిలోల కణితిని జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య హాస్పిటల్ వైద్యులు శుక్రవారం ఆపరేషన్ చేసి, తొలగించారు. తక్కువ ఖర్చుతో అరుదైన శస్త్రచికిత్స చేసినట్లు జనరల్ సర్జన్ డాక్టర్ కార్తీక్‌రెడ్డి తెలిపారు. డాక్టర్ ఆమనిరెడ్డి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



కణితిని తొలగించిన వైద్యులు

అదుపుతప్పి టిప్పర్ బోల్తా

మానకొండూర్: మండలంలోని ఖాదర్‌గూడెం శివారులో కరీంనగర్–వరంగల్ ప్రధాన రహదారిపై మట్టిలోడ్‌తో వెళ్తున్న ఓ టిప్పర్ బోల్తాపడింది. వివరాల్లోకి వెళ్తే.. మానకొండూర్ మండల పరిధిలో నేషనల్ హైవే పనులు కొనసాగుతున్నాయి. శుక్రవారం మట్టిని తీసుకెళ్తున్న టిప్పర్ అదుపుతప్పి, బోల్తాపడింది. ఈ ఘటనతో రోడ్డుకిరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని, జేసీబీల సహాయంతో టిప్పర్‌ను పక్కకు తీశారు.

వైద్య విద్యలో సువర్ణాధ్యాయం

చొప్పదండి: ఒకేరోజు తొమ్మిది ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రారంభించుకోవడం ద్వారా వైద్య విద్యలో సువర్ణాధ్యాయం ప్రారంభమైందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో విప్లవాత్మక మార్పులు మొదలయ్యాయని, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకువచ్చిన సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోలేనిదన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు అందుతున్నాయన్నారు. ఒకేరోజు తొమ్మిది మెడికల్ కళాశాల తరగతులను ప్రారంభించి బీఆర్ఎస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు.

విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న కిష్టారెడ్డి

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామ శ్రీ మానసాదేవి ఆలయానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వంతడ్పుల గ్రామానికి చెందిన సామ కిష్టారెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం 3 గ్రాములపైగా బంగారం, రూ.20 వేల నగదును విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షుడు బద్దం నర్సింహారెడ్డి, చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు మామిడాల నాగసాయి శర్మ, భక్తులు పాల్గొన్నారు.

నేడు అవగాహన సదస్సు

గన్నేరువరం: మండలంలోని గునుకుల కొండాపూర్, గన్నేరువరం రైతు వేదికల్లో రైతు రుణమాఫీపై శనివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి కిరణ్మయి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌బీఐ, తెలంగాణ గ్రామీణ బ్యాంకు అధికారులు గునుకుల కొండాపూర్ రైతు వేదికలో ఉదయం 10:30 గంటలకు, ఇండియన్ బ్యాంకు అధికారులు గన్నేరువరంలో రైతు వేదికలో ఉదయం 11:30 గంటలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ బ్యాంకుల్లో క్రాప్‌లోన్ మాఫీలో ఉన్న మండలంలోని రైతులు సదస్సుకు హాజరుకావాలన్నారు.

సర్పంచ్‌కు అభినందనలు



రామడుగు: మండలంలోని వెలి చాల గ్రామం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ –2023లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో రాష్ట్రస్థాయిలో అవార్డును దక్కించుకుంది. శుక్రవారం సర్పంచ్ వీర్ల సరోజన ప్రభాకర్ రావును బీఆర్ఎస్ నాయకులు పంచాయతీ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, బీఆర్ఎస్ సోషల్ మీడియా చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ ఆరెపల్లి ప్రశాంత్, సిరిసిల్ల సంజీవ్, కల్లెపల్లి అనిల్, మహిపాల్, మహేందర్, కారోబార్ రాజు పాల్గొన్నారు.

సమాజంలో ఇంజినీర్ల పాత్రకీలకం



మాట్లాడుతున్న కెప్టెన్ లక్ష్మీకాంతారావు



నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

- కిట్స్ కళాశాల చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీ కాంతారావు

హుజూరాబాద్‌రూరల్ : సమాజంలో ఇంజినీర్ల పాత్రే కీలకమని కిట్స్ కళాశాల చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీ కాంతారావు అన్నారు. మండలంలోని సింగపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ ఇంజినీరింగ్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా హాజరై ఆయన మాట్లాడారు. ఇంజినీర్లతో దేశ గౌరవం పెరుగుతుందన్నారు. అనంతరం సీనియర్ అధ్యాపకులు ఇందుర్తి రమేశ్ కుమార్, నీలకంఠ దేశ్పాండేలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శంకర్, వివిధ విభాగాధిపతులు డాక్టర్ అనిల్, యోగేశ్ ఫండలిక్, ఎంవీ సతీశ్ కుమార్, రమేశ్, రవీంద్రబాబు, కే ప్రవీణ్ కుమార్ రావు, అకాడమిక్ కో ఆర్డినేటర్ మల్లయ్య, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చాణక్య డిగ్రీ కళాశాలలో..

జమ్మికుంట: పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం సందర్భంగా ఇంజినీరింగ్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ, డైరెక్టర్ సీహెచ్ శివ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాయికృష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులకు సన్మానం..

గంగాధర: ఇంజినీరింగ్ డే సందర్భంగా శుక్రవారం మండలకేంద్రంలోని పంచాయితీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో పలువురు ప్రజాప్రతినిధులు ఇంజినీరింగ్ అధికారులను సన్మానించారు. డీఈఈ లచ్చయ్యతో పాటు ఏఈలు రమేశ్, సచిన్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వేముల దామోదర్, కంకణాల విజయేందర్ రెడ్డి, మడ్లపల్లి గంగాధర్, అట్ల రాజిరెడ్డి, శంకర్, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

ఇల్లందకుంట: ఈనెల 17న హైదరాబాద్ రాజీవ్‌గాంధీ ప్రాంగణం తుక్కగూడలో నిర్వహించే సోనియా గాంధీ విజయభేరి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాట్లాడారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలన్నారు. సమావేశంలో పీసీసీ సభ్యులు కర్ర భగవాన్‌రెడ్డి, జిల్లా మత్స్యశాఖ చైర్మన్ మల్లేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, పలు గ్రామాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అక్రమ రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలి

చొప్పదండి: పట్టణంలోని బ్రాహ్మణ కుంట హద్దులను చూపి అక్రమంగా చేసుకున్న రిజిస్ట్రేషన్లను వెంటనే నిలిపివేయాలని కోరుతూ ఏఐఎఫ్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ శుక్రవారం తహసీల్దార్ నరేందర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే నంబర్ 301ను చూపుతూ పట్టణంలోని బ్రాహ్మణకుంట శిఖం భూమిని పలువురు ప్రజాప్రతినిధులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. మార్కెట్ విలువ ఎక్కువగా ఉండటంతో అక్రమార్కులు శిఖం భూమిపై కన్నేశారని, అక్రమంగా చేసుకున్న రిజిస్ట్రేషన్లను రద్దు చేయడంతో పాటు, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని, లేకపోతే స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట బద్రీనాథ్, తదితరులున్నారు.



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న శేఖర్

బాధిత కుటుంబానికి పరామర్శ

సైదాపూర్: మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి రుద్రారపు రాజయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని కరీంనగర్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ చైర్మన్ పొన్నం ప్రభాకర్ శుక్రవారం పరామర్శించారు. ఇక్కడ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల పద్మనాభం గౌడ్, ఒడ్నాల శ్రీనివాస్, శంకర్‌గౌడ్, ఏరుకొండ రవి, ఒజ్జ కొముర‌య్య, నడిగడ్డ సారయ్య, కనకయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్‌గౌడ్, న్యాదండ్ల రాజ్‌కుమార్, వేముల శ్రీకాంత్, మధు, అరుణ్ తదితరులున్నారు.



పరామర్శిస్తున్న పొన్నం ప్రభాకర్

యథావిధిగా వాహనాల రాకపోకలు

రామడుగు: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలకేంద్రం సమీమపంలోని మోతె వాగుపైన బ్రిడ్జి వద్ద మట్టి కొట్టుకుపోవడంతో గుంతలుగా మారి ప్రమాదకరంగా మారింది. దీంతో ఆర్టీసీ బస్సుల రాకపోకలను అధికారులు నిలిపివేశారు. కాగా సర్పంచ్ భర్త మాజీ సర్పంచ్ పంజాల జగన్‌మోహన్‌గౌడ్ మట్టి పోసి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. దీంతో బ్రిడ్జిపై నుంచి వాహనాల రాకపోకలు యథావిధిగా సాగుతున్నాయి.



మరమ్మతు చేయిస్తున్న జగన్ మోహన్‌గౌడ్

పంటల పరిశీలన

రామడుగు: మండలంలోని వెంకట్రావుపల్లిలో శుక్రవారం ఏరువాక శాస్త్రవేత్తలు వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న, వరి పంటలకు మొగిపురుగు సోకే అవకాశం ఉండడంతో నివారణ చర్యల గూర్చి వివరించారు. ఏరువాక శాస్త్రవేత్తలు మంజులత, ఉషారాణి, మదన్ మోహన్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, రైతులు పాల్గొన్నారు.



మొక్కజొన్నను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు